ప్రజాశక్తి
మంగళవారం 11 నవంబర్ 2025
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

చట్ట ప్రకారం విచారణ జరుపుతాం

ఎస్‌పికి వినతిపత్రం సమర్పిస్తున్న బాధితులు

ప్రజాశక్తి-నెల్లూరు:ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో బాధితుల నుంచి తాము స్వీకరించిన ఫిర్యాదులన్నింటిని పరిశీలించి చట్టప్రకారం విచారణ చేపట్టి తగిన విధంగా న్యాయం చేస్తామని ఎస్పి డాక్టర్ అజిత వేజెండ్ల పేర్కొన్నారు. సోమవారం నగరంలోని ఉమేష్‌చంద్రా కాన్ఫరెన్స్ హాల్ లో ఏర్పాటు చేసిన పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ కార్యక్రమంలో 134 ఫిర్యాదులు స్వీకరించడమన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, సంబంధిత పోలీసు అధికారులతో స్వయంగా ఫిర్యాదుదారులను మాట్లాడించి, వారికి తక్షణమే ఉపశమనం కలిగించే విధంగా తగిన చర్యలు తీసుకున్నట్లు మీడియాకు తెలిపారు. ప్రజా ఫిర్యాదుల పట్ల అలసత్వం ఉండరాదు.. ప్రజలతో జవాబుదారీగా వ్యవహరించి పిటీషన్లను పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశామన్నారు.ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ ఎస్.పి.(అడ్మిన్) సిహెచ్ .సౌజన్య,ఆత్మకూరు డిఎస్పి వేణుగోపాల్, ఎస్‌బి డిఎస్పి శ్రీనివాసరెడ్డి,లీగల్ అడ్వైజర్ శ్రీనివాసులు రెడ్డి,సిసిఆర్ సిఐ భక్తవత్సల రెడ్డి,ఎస్‌బి-2 సిఐ శ్రీనివాసరెడ్డి కంప్లైంట్ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.

కౌలు రైతులకు గుర్తింపు కార్డులు అందజేయాలి

మాట్లాడుతున్న కౌలు రైతు సంఘం నాయకులు

ప్రజాశక్తి-నెల్లూరు:జిల్లాలోని కౌలు రైతులందరికీ ప్రభుత్వం గుర్తింపు కార్డులు అందజేయాలని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వారికి వర్తింప చేయాలని డిమాండ్ చేస్తూ ఏపి కౌలు రైతు సంఘం జిల్లా కమిటీ కలెక్టరేట్ ఎదుట ధర్నా కార్యక్రమం చేపట్టింది. ఈ సందర్భంగా నాయ కులు మాట్లాడుతూ కౌలు రైతులు దరికీ అన్నదాత సుఖీభవ పథకం కింద రూ.20 వేలు అందజేయాలని, యూరియాను రైతులకు కౌలు రైతులకు అందరికీ సక్రమంగా అందించాలని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం కలెక్టర్‌ను కలిసి కౌలు రైతు సంఘం నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కౌలు సంఘం జిల్లా అధ్యక్షుడు ముక్కాల గురునాథం, జిల్లా కార్యదర్శి తుళ్లూరు గోపాల్, సీనియర్ నాయకులు పొట్టేపాలెం చంద్రమౌళి,రైతు సంఘం జిల్లా కార్యదర్శి మూలివెంగయ్య, జిల్లా అధ్యక్షులు పుడిపర్తి జనార్దన్, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.మోహన్‌రావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మంగళ పుల్లయ్య, నాయకులు పాల్గొన్నారు.

'మాలపాటి'కి పరామర్శ

ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్: సోషల్ మీడియా కేసుతో నెల్లూరు సెంట్రల్ జైల్లో ఉన్న లండన్ లోని ప్రముఖ వ్యాపార వేత్త మాలపాటి భాస్కర్ రెడ్డి వైఎస్ఆర్‌సిపి నెల్లూరు సిటీ ఇన్చార్జ్ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి సోమవారం ములాకత్తయ్యారు. చంద్రశేఖర్ రెడ్డి భాస్కర్ రెడ్డితో మాట్లాడుతూ అధైర్య పడవద్దని పార్టీ మీకు అండగా ఉంటుందని ఆయనకు భరోసా ఇచ్చారు.

కోటి సంతకాల సేకరణ

ప్రజాశక్తి-గుడ్లూరు రూరల్: మండలంలోని ఎలూరుపాడు పంచాయతీలో మండల పార్టీ ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీల, ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సమీకరణ, రచ్చబండ, కమిటీలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమం లో గుడ్లూరు మండల పార్టీ ఉపాధ్యక్షులు కాట్రగడ్డ వెంకట్రావు, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు బిళ్లా రమ ణయ్య, కర్నూరపు అశోక్, కాపులూరి మధుసూదన్, తాటిపర్తి రమేష్, దేవనబోయిన నిర్మల, కృష్ణవేణి, ప్రసాద్, కాకు అంజయ్య, జాలమ్మ పాల్గొన్నారు.

మూగజీవాలకు షెల్టర్లు ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్:మూగజీవాలైన వీధి కుక్కలకు, గోవులకు ప్రత్యేక షెల్టర్లను ఏర్పాటు చేసి, ప్రజలకు అసౌకర్యం కలగకుండా భద్రత కల్పించాలని, కలెక్టర్ హిమాన్షు శుక్లాకు, న్యాయవాది, సామాజికవేత్త ఇర్ల వెంకటరమణయ్య వినతి పత్రం అందజేశారు. కలెక్టరేట్ లోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో సోమవారం వినతి పత్రం అందజేశారు.

ఇళ్ల పట్టాలు అందజేయాలి

మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-నెల్లూరు:స్థానిక 26వ డివిజన్ పరిధిలోని డ్రైవర్స్‌కాలనీ ప్రాంత ప్రజల నివాసాలకు ప్రభుత్వం పట్టాలు పంపిణీ చేయాలని సిపిఎం రూరల్ కమిటీ డిమాండ్ చేసింది. సోమవారం కలెక్టరేట్ ఆవరణలోని తిక్కన ప్రాంగణంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి సిపిఎం రూరల్ కమిటీ ఆధ్వర్యంలో నాయకులు, స్థానిక ప్రజలు హాజరై తమ సమస్యను జిల్లా అధికారులకు విన్నవించుకున్నారు. తమ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు జిల్లా అధికారులు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మీడియాతో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, రూరల్ కార్యదర్శి కొండా ప్రసాద్ మాట్లాడుతూ రూరల్ పరిధిలోని 26వ డివిజన్ డ్రైవర్స్ కాలనీ వాసులకు ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని, సైడ్ కాలువల నిర్మాణం చేపట్టాలన్నారు. 26 డివిజన్లోని డ్రైవర్స్ కాలనీలో దాదాపు 40 సంవత్సరాలు నుండి నివాసం ఉంటు కార్పొరేషన్‌కు అన్ని పన్ను చెల్లిస్తున్నా రన్నారు. ఈ ప్రాంత ప్రజల నివాసాలకు ప్రభుత్వం పట్టాలు ఇవ్వకపోవడం వల్ల ఆర్థిక సమస్యలు ఎదురైన సమయంలో తీవ్ర ఇబ్బందులెదుర్కొంటున్నారన్నారు. వారి నివాసాలకు పట్టాలు ఉంటే ఆర్థిక సమస్య ఏర్పడితే బ్యాంకుల్లో రుణాలు తీసుకొనేందుకు ఎంతో ఉపయోగపడ తాయన్నారు. అదేవిధంగా సైడ్ కాలువలో నిర్మాణం లేకపోవడం వలన, వర్షాల టైంలో వచ్చే నీరు ఇళ్లలోకి చేరి ముంపునకుగురవ్వుతుందన్నారు.. అదేవిధంగా ఉడ్ కాంప్లెక్స్ పరిధిలోని దాదాపు 25 మంది దళిత కుటుంబాలు నివాసం ఉంటున్నారు. వారికి ఇళ్ల స్థలాలు, ఇళ్ల పట్టాలు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కె పెంచల నరసయ్య,పార్టీ నాయకులు సంపత్ కు మార్, పి. నరసింహారెడ్డి, శివాజీ, వెంకటేష్, పరిపినమ్మ, సుబ్రహ్మణ్యం, వెంకటేశ్వర్లు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

సర్వీస్ రోడ్డును పునరుద్ధరించాలి

ప్రజాశక్తి-నెల్లూరు :రూరల్ నియోజకవర్గం 25వ డివిజన్ పరిధిలోని బుజబుజనెల్లూరు ప్రాంత ప్రజలు జాతీయ రహదారి పైకి చేరుకొని ప్రయాణించేందుకు అవసరమైన సర్వీసు రోడ్డును పునరుద్ధరించాలని కోరుతూ స్థానిక సిపిఎం శాఖ సభ్యులు డిఆర్ఒను కలిసి వినతిపత్రం అందజేశారు. సోమవారం కలెక్టరేట్ ఆవరణలోని తిక్కన ప్రాంగణంలో నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో స్థానిక ప్రజలు జిల్లా అధికారులను కలిసి తమ సమస్యను వివరించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా సిపిఎం రూరల్ కార్యదర్శి కొండా ప్రసాద్ మాట్లాడుతూ బుజబుజ నెల్లూరు నుండి నిత్యం వందలాది మంది విద్యార్థులు, కార్మికులు ఈ ప్రాంతం నుండి నగరంలోకి రాకపోకలు సాగిస్తుంటుంటారు. గతంలో ఇక్కడ సర్వీస్ రోడ్డు ఉండడం వలన ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉండేదన్నారు. ప్రస్తుతం హైవే బ్రిడ్జి నిర్మాణం పేరుతో సర్వీసు రోడ్డు మూసి వేయబడటం వలన దాదాపు 20 వేల మంది జనాభా ఉండే ఈ ప్రాంతం నుండి పోవాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జిల్లా అధికారులు స్పందించి సర్వీసు రోడ్డు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పి. నరసింహారెడ్డి, కె.కృష్ణమూర్తి, డి వెంకటేశ్వర్లు, సుబ్రహ్మణ్యం,ఎస్‌కె ఇర్ఫాన్ పాల్గొన్నారు.

ప్రజాకవి అందెశ్రీ మృతి బాధాకరం

ప్రజాశక్తి-కందుకూరు :మన కాలపు వాగ్గేయ కారులలో అందెశ్రీ ఒకరు. ఆయన సోమవారం ఉదయం కన్నుమూసినట్లు తెలిసి చాలా బాధకలిగిందని కందుకూరు జాషువా సాహిత్య సాంస్కృతిక సంస్థ నిర్వాహకులు తెలిపారు. ఆయన హఠాన్మరణం సాహితీ లోకానికి తీరని లోటన్నారు. అందెశ్రీకు జాషువా సాహిత్య సాంస్కృతి సంస్థ అధ్యక్షులు ముప్పవరపు. కిషోర్, కార్యదర్శి చినమాల కోటేశ్వరరావు, సంఘసాలకులు గోరా చిరంజీవి, గాంధ హరిప్రసాద్, నివాళులు అర్పించారు. మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

కుళాయిల్లో కలుషిత నీరు సరఫరా

ప్రజాశక్తి-నెల్లూరు :నగర నియోజకవర్గం నియోజకవర్గంలో 53, 54 డివిజన్ల పరిధిలో కుళాయిలలో కలుషిత నీరు సరఫరా అవుతున్నదని,తక్షణమే సమస్యను పరిష్కరించి మంచినీటిని సరఫరా చేయాలని కోరుతూ సిపిఎం 53 వ డివిజన్ శాఖ ఆధ్వర్యంలో నగరపాలక సంస్థ కమిషనర్ నందన్ కు వినతి పత్రం సిపిఎం నాయకులు సమర్పించారు.ఈ సందర్భంగా సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు నగర కమిటీ సభ్యులు కత్తి పద్మ మాట్లాడారు.నెల్లూరు సిటీ నియోజకవర్గ పరిధిలోని 53 54 డివిజన్ల పరిధిలో కొళాయిలలో కలుషిత నీరు సరఫరా అయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.అన్నీ ఉన్నా అల్లుని నోట్లో శని ఉన్న చందంలా పెన్నా నది ఒడ్డునే 53 54 డివిజన్లు ఉన్నప్పటికీ తాగేందుకు గుక్కెడు మంచినీళ్లు కార్పొరేషన్ నుండి అందించలేకపోవడం విచారకరమన్నారు. షుగర్ ఫ్యాక్టరీ ఎదురుగా పెన్నా నదిలో ఏర్పాటుచేసిన వాటర్ ఫిల్టరేషన్ గ్యాలరీ మరమ్మతులకు గురై పని చేయకుండా పోయిందన్నారు.ఫలితంగా పెన్నా నదిలో ఉన్న నీరుని ఏమాత్రం శుద్ధి చేయకుండా యధా ప్రకారం పంపింగ్ చేస్తున్నారన్నారు.దీని వల్ల కుళాయిలలో కలుషిత నీరు సరఫరా అవుతున్నదన్నారు.అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని విజ్ఞప్తి చేశారు.లేని పక్షంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం 53వ డివిజన్ శాఖ కార్యదర్శి గడ్డం శ్రీనివాసుల రెడ్డి, స్థానిక నాయకులు ఎం.కృష్ణారావు, ఎం భార్గవి, వి లక్ష్మి, ఖాదరమ్మ, నాగేశ్వరమ్మ, తిరుపతమ్మ, ఏ టి ఆర్ బాషా, మణి, సునీల్, రాజేశ్వరి, బాబీ పాల్గొన్నారు.

సాగు భూమికి విద్యుత్తు సౌకర్యం కల్పించాలి

ప్రజాశక్తి-నెల్లూరు:జిల్లాలో సుమారు 7 గ్రామాల్లో నిరుపేద రైతాంగం ఇనాం మిగుల భూములను సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని, ఈ భూములకు విద్యుత్తు సరఫరా చేసేందుకు, శిస్తూ చెల్లించేందుకు ప్రభుత్వం అనుమతి ఇవ్వాలని కోరుతూ రైతులు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. సోమవారం కలెక్టరేట్ ఆవరణలోని తిక్కన ప్రాంగణ ంలో ప్రజాస మస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొని తమ సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మండలం లోని పేడూరు, కృష్ణారెడ్డి పాలెం, కోవెరపాలెం, పాపిరెడ్డి పాలెం అరుంధతి వాడ, ఇస్కపాలెం,, తోటపల్లి,తోటపల్లి గూడూరు గ్రామాల రైతులు ఇనాం భూములను సాగు బడి చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారన్నారు.అదే విధంగా 2007 సంవత్సరము నుండి పాపిరెడ్డి పాలెం సర్వే నెంబర్ 497, 498 లలో సుమారు 250 ఎకరాల ఇనాం మిగులు భూమిని గత 18 సంవత్సరాలుగా నిరుపేద పేద ప్రజలమైన మేము సాగు చేసుకొనిచు కుటుంబాలను పోషించు కొనుచున్నాము, కానీ ఇప్పటివరకు ఆ భూమికి సిస్తూ గాని సాగు చేసుకొనుటకు మోటర్ల కు విద్యుత్తు సరఫరా చేసేందుకు ఎటువంటి అనుమతులు ఇవ్వలేదన్నారు. రైతుల సమస్యలను జిల్లా అధికారులు పరిశీలించి సాగు భూమికి కరెంటుచేసేందుకు, శిస్తూ ఏర్పాటు చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పుల్లయ్య, సిపిఎం సీనియర్ నాయకులు చంద్ర మౌళి, మోహన్ రావు, తోటపల్లి గూడూరు మండల కార్యదర్శి ఈపూరు లక్ష్మయ్య, ఆటో కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మారుబోయిన రాజా, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి పచ్చ మధు, రైతు సంఘం మండల కార్యదర్శి చింత రామసుబ్బయ్య, మండల కమిటీ సభ్యులకు బండి శౌరి, ఎనమాల కొండయ్య, ఉండ్రాళ్ళ సీనయ్య, తోటపల్లి గూడూరు మండల ఇనాం భూములు సాగుబడి చేస్తున్న రైతులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఆవరణలో ధర్నా చేస్తున్న దృశ్యం

వైసిపి విమర్శలకు టిడిపి ఖండన

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :అధికారంలో ఉన్నప్పుడు దళితులను జైలుకు పంపి, అధికారం కోల్పోయిన తర్వాత వారిపై ప్రేమ ఒలక బోస్తున్న వైసీపీ నాయకులు తీరు “దయ్యాలు వేదాలు వల్లించిన”చందంగా ఉందని టీడీపీ కన్వీనర్ కొణతం రఘుబాబు ఎద్దేవా చేశారు. దళితుల ఇళ్ల టీడీపీ నాయకులు కూలగొట్టారని వైసీపీ కన్వీనర్ ఉప్పల శంకరయ్య గౌడ్ చేసిన విమర్శలను టీడీపీ నాయకులు రఘుబాబు, తోటపల్లి రామ్మోహన్ నాయుడు, మన్నెం జితేంద్ర గౌడ్, దారా వెంకటేశ్వర్లు, తిప్పి కొట్టారు. ఈ సందర్భంగా సోమవారం తోటపల్లిగూడూరు మండలం, తోటపల్లి పంచాయతీ కామాక్షినగర్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రఘుబాబు మాట్లాడారు. డక్కిలివారిపాలెం గ్రామానికి చెంది న మీదూరు శినయ్య, దారా విజ య్ కుమార్ లు ప్రభుత్వ భూమిని ఆక్రమించి నిర్మించిన ఇంటిని తాము కూ లగొట్టించామని వైసీపీ నాయకులు చేసిన విమర్శలను వారు తీవ్రంగా ఖండించారు. సమావేశంలో ఎంబేటీ వెంకటేశ్వర్లు, మీదూరు రవి, కృష్ణయ్య, శీనయ్య, టీడీపీ నాయకులు, పాల్గొన్నారు.

ప్రజలకు నాణ్యమైన విద్యుత్

ప్రజాశక్తి-నెల్లూరు:గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజల కరెంటు కష్టాలకు చెక్ పెడుతూ, ఎటువంటి అంతరాయం లేకుండా 24 గంటల పాటు నాణ్యమైన విద్యుత్ అందించడమే చంద్రన్న వెలుగుల కార్యక్రమం ప్రధాన ఉద్దేశంగా కలెక్టర్ హిమాన్షు శుక్ల తెలిపారు. సోమవారం రూరల్ నియోజకవర్గ పరిధిలోని 1వ డివిజన్ కోడూరుపాడు ఎస్.టి. కాలనీలో ఘనంగా నిర్వహించిన చంద్రన్న విద్యుత్‌వెలుగుల కార్యక్రమంలో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డితో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. స్థానిక రైతు మట్టెపు రమణయ్య యాదవ్ చేత విద్యుత్ వెలుగుల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ హిమాన్షు శుక్ల మాట్లాడుతూ విద్యుత్ అభివృద్ధి పనులతో ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అవుతుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 3–ఫేజ్ కరెంటు, 24 గంటల కరెంటు కోసం 9,139 కోట్ల రూపాయల వ్యయంతో రాష్ట్ర ప్రభుత్వం కరెంటు అభివద్ధి పనులు శరవేగంగా చేపడుతున్నట్లు చెప్పారు. భగత్ సింగ్ కాలనీ తరహాలో కోడూరుపాడు ఎస్.టి. కాలనీలో గిరిజనుల పట్టాల కోసం స్థానిక శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డితో కలిసి కృషి చేస్తానని చెప్పారు. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలతో సంబంధం లేకుండా అభివృద్ధి కార్యక్రమాల సాధనకు, ప్రజా సమస్యల పరిష్కారం కోసం చిత్తశుద్ధితో పనిచేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎమ్. వెంకటేశ్వర్లు, విద్యుత్ శాఖ ఎస్ ఈ రాఘవేంద్రన్ కార్పొరేటర్ జానా నాగరాజు, మాజీ మేయర్ నందిమండలం భానుశ్రీ, స్థానిక ప్రజాప్రతినిధులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, కోడూరు కమలాకర్ రెడ్డి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రూరల్ ఎంఎల్ఎ

మున్సిపల్ కార్మికులపై ప్రభుత్వ నిర్లక్ష్యం

ప్రజాశక్తి-నెల్లూరు:మున్సిపల్ కార్మికులు తమ న్యాయమైన సమస్యలకు ప్రభుత్వం పరిష్కారం చూపించాలని డిమాండ్ చేస్తూ గడిచిన 6 రోజుల నుంచి నిరసన ధర్నా చేస్తున్నా పట్టించుకోకుండా నిర్లక్ష్య ధోరణి అవలంభించడం సరికాదని ఏపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నగర కమిటీ నాయకులు టి.సలోమి, తాళ్లూరి రమేష్ అన్నారు. సోమవారం కార్పొరేషన్ కార్యాలయం ఎదుట మున్సిపల్ కార్మికులు నిర్వహిస్తున్న నిరసన ధర్నా 7వ రోజు యథాతదంగా సాగింది. మున్సిపల్ కార్మికులు చేస్తున్న నిరసన ధర్నా శిభిరం వద్దకు నగర మేయర్ పొట్లూరి స్రవంతి జయవర్ధన్ చేరుకొని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్మికుల సమస్యల పరిష్కరించేందుకు తమ వంతు కృషి చేస్తానని కార్మికులకు హామీ ఇచ్చారు.కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు కత్తి శ్రీనివాసులు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నెల్లూరు నగర అధ్యక్షులు సిహెచ్ మనోజ్ కుమార్, నాయకులు మట్టి పార్టీ శ్రీనివాసులు, జి. కామాక్షమ్మ, భాగ్యమ్మ, వెంకటేశ్వర్లు, రావమ్మ, దయామణి పాల్గొన్నారు.

అర్జీదారుల సమస్యలకు పరిష్కారం

ప్రజాశక్తి-నెల్లూరు:పలు సమస్యల పరిష్కారం కోసం.. జిల్లా కేంద్రానికి వచ్చే అర్జీదారుల సమస్యలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని కలెక్టర్ హిమాన్షు శుక్ల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ హిమాన్షు శుక్లతో పాటు జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, డిఆర్ఒ విజయకుమార్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్‌రెడ్డి, డ్వామా పీడీ గంగా భవాని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ హిమాన్షు శుక్ల మాట్లాడుతూ ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి అర్జీదారుడు సంతప్తిచెందేలా నిర్ణీత గడువులోపు పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లాఅధికారులు పాల్గొన్నారు.

అక్రమణలో బస్ షెల్టర్..!

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు:బస్ షెల్టర్ అక్రమణకు గురి కావడంతో బస్సు ఎక్కేందు కు వచ్చే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొం టున్నారు. వివరాల్లోకి వెళితే..మండలంలోని పొట్లపూడి గ్రామస్తుల సౌకర్యార్థం ప్రభుత్వం బస్ షెల్టర్ ను నిర్మించింది. బస్ షెల్టర్ ను, ఖాళీ స్థలాన్ని అదే గ్రామానికి చెందిన అనపల్లి ప్రణయ్ అనే వ్య క్తి ఆక్రమించుకున్నాడు. దాంతో బస్ కోసం వచ్చే ప్రయా ణికులు, ముఖ్యంగా మహిళలు, పిల్లలు, వృద్ధులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రణయ్ ఆక్రమణలోని బస్ షెల్టర్‌ను, స్థలాన్ని విడిపించాలని గ్రామస్తులు సోమవారం గ్రీవెన్స్ సెల్ లో ఎంపీడీఓ వెంక టేశ్వర్లుకు వినతి పత్రం అందజేశారు.

ఎంఎల్ఎకు వినతి

పజాశక్తి-కందుకూరు:ంలో వర్కింగ్ జర్నలిస్టులుగా పని చేస్తున్న ప్రతి ఒక్కరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలని కందుకూరు జర్నలిస్టు వెల్ఫేర్ అసోసి యేషన్ (కేజేడబ్ల్యుఏ) యూనియన్ నాయకులు కందుకూరు ఎమ్మెల్యేను కోరారు. పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో సోమవారం కందుకూరు జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ (కేజేడబ్ల్యూఏ) యూనియన్ నాయకులు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ను కలిసి వినతి పత్రం అందజేశారు. ముందుగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావును శాలువాతో సత్కరించారు. వినతి పత్రం అందించిన వారిలో కేజేడబ్ల్యుఏ అధ్యక్షులు యర్రంశెట్టి ఆనందమోహన్, వర్కింగ్ ప్రెసిడెంట్ గౌడ్ పేరు రాము, ఆర్గనైజింగ్ సెక్రెటరీ కె కష్ణ, కోశాధికారి చక్కా కేశవరావు, సభ్యులు ప్రభాకర్, ఎస్.కష్ణమోహన్, శ్రీకాంత్, మాధవరావు తదితరులున్నారు.

ఎంఎల్ఎ ఇంటూరికి వినతిపత్రం సమర్పిస్తున్న జర్నలిస్టులు

ఆహార పొట్లాలు పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు: ఐఎఫ్.సి ఫౌండేషన్ కందుకూరు వారి ఆధ్వర్యంలో ఒక దాత సహా యంతో పేదవారికోసం కందు కూరులోని వృద్ధు లను గుర్తించి వారికి ఆహార ప్యాకెట్లు పంపి ణీ చేశారు.ప్రతి ఒక్కరూ తమ సామా జిక బాధ్యతగా పేదవారికి సహాయం అందిస్తే సమా జానికి ఎంతో మేలు జరుగుతుంద ని ఫౌండేషన్ సెక్రెటరీ షంషేర్ అన్నారు. కార్యక్రమంలో ప్రెసిడెంట్ సాజిద్, ట్రజరర్ హఫీజ్, ఇన్‌ఛార్జ్ అయూబ్ ఖాన్ పఠాన్, షంషుద్దీన్ పాల్గొన్నారు.

స్థలం కేటాయించాలి

ప్రజాశక్తి-నెల్లూరు: రాపూరు మండలం, పెంచలకోన లోని ప్రముఖ పుణ్య క్షేత్రం పెంచలకోన లో యానాదుల ఆరాధ్య దైవం పెంచల నరసింహా స్వామి, చెంచులక్ష్మి ఆలయ ప్రాంగణంలో యానాదుల కోసం సత్రం నిర్మాణం నిమిత్తం ఎకరా స్థలం కేటాయించాలని కోరుతూ యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె.సి పెంచ లయ్య కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. సోమవారం కలెక్టరేట్ ఆవరణంలోని తిక్కన ప్రాగణంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఆయన పాల్గొని జిల్లాలోని పలు ప్రాంతాలల్లో యానాదుల సమస్యలను వివరించి వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని వినతి చేశారు.

జనసేన అధ్యక్షుడిగా 'సనిశెట్టి'

ప్రజాశక్తి-గుడ్లూరు: మండలం జనసేన అధ్యక్షులుగా సనిశెట్టి గిరిబాబును ఎంపిక చేసినట్లు కందుకూరు నియోజకవర్గం జనసేన ఇన్‌ఛార్జి దేవుళ్ల భాస్కర్ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా గు డ్లూరు ఎంపీడీఓ కార్యా ల యంలో ఎంపీడీఓ వై వెంకటేశ్వం రావు బాబుకు శాలువా కప్పి అభినందించారు. కార్యకర్తలు కొలకలూరి అమో సు, ఆళ్ల శివ, రంగ సాయి, కొట్టే పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

సన్మానిస్తున్న దృశ్యం

సమస్యలు పరిష్కరించాలని వినతులు

ప్రజాశక్తి-కందుకూరు: పురపాలకసంఘం కార్యాలయంలో సోమ వారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదులు, డ యల్ యువర్ కమిష నరు కార్యక్ర మం ద్వారా 5 అర్జీలు వచ్చి నట్టు మున్సిపల్ కమిషనర్ కె.అనుష తెలిపారు. ఈ కార్యక్రమంలో అందరు సెక్షన్ హెడ్స్ పాల్గొన్నారు. ప్రజా పిర్యా దుల కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకో వాలని మున్సిపల్ కమిషనర్ తెలియజేశారు.

పచ్చదనం..పరిశుభ్రతపై శిక్షణ

ప్రజాశక్తి-వలేటివారిపాలెం: మండల పరిషత్ కార్యాలయంలో ఈనెల 13నుంచి 15వ తేదీ వరకు శిక్షణ తరగతులు జరగనున్నట్లు స్థానిక ఎంపీడీఓ శంకర్‌రావు సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈనెల 13న పంచాయతీ కార్యదర్శులకు సర్పంచ్లకు ఉపసర్పంచులకు 14న ఎంఆర్పి లకు గ్రీన్ అంబాసిడర్లకు 15వ తేదీ విఒఎలకు, డ్వాక్రా సభ్యులకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు ఆ శిక్షణ తరగతులకు వివిధ స్థాయిలలో ఉద్యోగుల పైన సూచించిన ప్రతి ఒక్కరూ తప్పక హాజరు కావాలని తెలియజేశారు.

మౌలిక వసతులు కల్పిస్తాం

ప్రజాశక్తి-గుడ్లూరు రూరల్

అన్ని హంగులతో కూడిన పునరావాస కాలనీలు నిర్మిస్తున్నామని, వారికి అవసరమైన అన్ని మౌలిక వసతులను కల్పిస్తున్నామని ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. మండలంలోని సాలిపేట గ్రామంలోని ఆర్ అండ్ ఆర్ కాలనీలో నూతనంగా ఓ దేవాల యానికి శంకుస్థాపన కార్యక్రమం సోమవారం నిర్వహించారు.కార్యక్రమానికి కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రామాయ పట్నం పోర్టు నిర్మాణం కోసం భూములను ఇచ్చిన ప్రజల పునరావాసం కోసం ప్రభుత్వం అన్ని సౌకర్యాలతో కూడిన ఆర్ అండ్ ఆర్ కాలనీలను నిర్మిస్తోందని పేర్కొన్నారు. దానిలో భాగంగా ఎస్టీ కాలనీలో నిర్మిస్తున్న దేవాలయ శంకుస్థాపనకు గ్రామస్తుల ఆహ్వానం మేరకు హాజరై పూజలు నిర్వహించినట్లు తెలిపారు. జిల్లా పారిశ్రామికంగా వేగంగా అభివద్ధి చెందు తోందని, రామాయపట్నం పోర్టు, బీపీసీఎల్, ఇండో సోలార్ వంటి భారీ పరిశ్రమలు నెలకొన్నాయని చెప్పారు. ఆ కంపెనీల కోసం భూములు త్యాగం చేసిన రైతుల కోసం అన్ని హంగులతో కూడిన పునరావాస కాలనీలు నిర్మిస్తున్నామని, వారికి అవసరమైన అన్ని మౌలిక వసతులను కల్పిస్తున్నామని వివరించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జనిగిర్ల నాగరాజు, నాయకులు చేపల రమణయ్య, అట్ల కోటయ్య, ఆవుల శ్రీను, పోలుగంగు కృష్ణ, గొల్లపోతు హరిప్రసాద్, సుబ్రహ్మణ్యం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బ్యాంకును వెంటనే ఏర్పాటు చేయాలి



కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-నెల్లూరు: నగర నియోజకవర్గ పరిధిలోని 53, 54వ డివిజన్ల పరిధిలో ప్రభుత్వ బ్యాంకును ఏర్పాటు చేయాలని, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బం దులను పరిష్కరించాలని కోరుతూ సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ హిమాన్షు శుక్లా కు వినతిపత్రం సమర్పిం చారు.ఈ సందర్భంగా సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు, నగర కమిటీ సభ్యులు మూలం ప్రసాద్ లు మాట్లాడారు. సిటీ నియోజకవర్గ పరిధిలోని 53 , 54 డివిజన్ల పరిధిలో వెంకటేశ్వరపురం జనార్ధన్ రెడ్డి కాలనీ గాంధీ గిరిజన కాలనీ భగత్ సింగ్ కాలనీ తదితర ప్రాంతాలు ఉన్నాయన్నారు. వీటితో పాటుగా అదనంగా 7 వేల టిడ్కో అపార్ట్మెంట్లు, 9వేలకు పైగా జగనన్న ఇళ్లు ఉన్నాయ న్నారు.మొత్తం కలిపి లక్ష మందికి పైగా ప్రజలు ఈ ప్రాంతంలో నివసిస్తున్నారన్నారు. ఆర్థిక లావాదేవీలు జరుపుటకు ప్రభుత్వ బ్యాంకు లేకపోవడంతో రోజువారి నెల్లూరు నగరానికి రాకపోకలు జరుపుటకు వందల రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తుందన్నారు.పొదుపు మహిళలు విద్యార్థులు ఉద్యోగులు , సామాన్య ప్రజలు ప్రభుత్వ బ్యాంకు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. తక్షణమే కలెక్టర్ స్పందించి ప్రభుత్వ బ్యాంకు ఏర్పాటు చేయాలని కోరారు. అర్జీని స్వీకరించిన కలెక్టర్ బ్యాంకు ఏర్పా టుకు తగు చర్యలు తీసుకోవాలని ఉన్నతాధి కారులను ఆదేశించారు. వెంకటేశ్వర పురంలో ప్రభుత్వ బ్యాంకు ఏర్పాటు చేసేంతవరకు ప్రజలతో కలిసి ఉద్యమం చేస్తామన్నారు. కార్యక్రమంలో సిపిఎం నగర కమిటీ సభ్యులు కత్తి పద్మ, శాఖ కార్యదర్శి 53వ డివిజన్ శాఖ కార్యదర్శి గడ్డం శ్రీనివాసులు రెడ్డి, స్థానిక నాయకులు ఎం.కృష్ణారావు, ఎం.భార్గవి, వి.లక్ష్మి, రాజేశ్వరి, ఏటిఆర్ బాషా, మణి, సునీల్, నాగేశ్వరమ్మ, తిరుపతమ్మ పాల్గొన్నారు.

సకాలంలో యూరియా అందించాలి

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: వరి పంట పండిస్తున్న రైతులకు సకాలంలో యూరియాని అందించాలని, సిపిఐ, ఏపీ రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు దామా అంకయ్య, ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు షాన్ వాజ్ మాట్లాడారు. జిల్లాలోని రైతులు దాదాపు లక్ష ఎకరాలు వరి పంట పండిస్తున్నారని తెలిపారు. మొదట కారు ఖరీఫ్ వ్యవసాయ పనులు ప్రారంభమయ్యాయని తెలిపారు. 15వ తేదీ నుండి సోమశిల నీటిని అధికారులు విడుదల చేయనున్నట్లు తెలిపారు.

సమస్యల పరిష్కార వేదిక వెల వెల..

ప్రజాశక్తి-గుడ్లూరు: లోని రెవెన్యూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ సెల్ అర్జీ దారులు ఎవరు రాకపోవడంతో సోమవారం వెల వెల పోయింది. గత రెండు మూడు నెలలుగా అనేకమంది రైతులు భూమి సమస్యలపై ఇచ్చిన అర్జీలకి పరిష్కారం చూపకపోవడంతో అర్జీ దారులు విముకత వ్యక్తం చేస్తున్నారు. సోమవారం ఉదయం నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు వినతుల కోసం ఎదురుచూసిన అధికారులకు కేవలం రెండు అర్జీలు మాత్రం సమర్పించారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి- కందుకూరు

:కందుకూరు పట్టణం శ్రీరామ్ నగర్ కాలనీలో డెంగ్యూ జ్వరంతో మరణించిన మునిబాబు కుటుంబాన్ని ఆమ్ ఆద్మీ పార్టీ కందుకూరు అసెంబ్లీ కన్వీనర్ నేతి మహేశ్వరరావు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు పాలేటి కోటేశ్వరరావు, బి.వెంకటేశ్వర్లు, సిపిఐ కందుకూరు కార్యదర్శి సురేష్, ఆప్ మహిళా నాయకురాలు ఈశ్వరమ్మతో కలిసి సోమవారం పరామర్శించారు.మతుడు మునిబాబు కుటుంబ పరిస్థితి గురించి తెలుసుకున్న నాయకులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.

విద్యార్థులకు పండ్లు పంపిణీ

ప్రజాశక్తి-కావలి : కావలి మండలంలోని మార్కండేయపురం పాఠశాలలో సోమవారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో విద్యార్థులకు గ్రామస్తులకు బత్తాయి, పండ్లు, తినుబండారాలను పంపిణీ చేశారు. తన మనవరాలు దివిత పుట్టినరోజును సందర్భంగా ఎన్నారై కుమారి స్నేహలత, అల్లుడు గణేష్ సూచనల మేరకు మార్కండేయపురం పాఠశాలలో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు రిటైర్డ్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.సత్య నారాయణ వెల్లడించారు. తమ సొంత నిధులతో పాఠశాలలో వెండాపోల్ నిర్మాణం చేపట్టనున్నట్లు హర్షధ్వానాల మధ్య వెల్లడించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.వెన్నెల్లక్ష్మయ్య మాట్లాడుతూ సత్యనారాయణ, పద్మావతి దంపతుల దాతృత్వాన్ని కొనియాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు టి.రామకృష్ణారెడ్డి, విద్యా కమిటీ చైర్మన్ కె.స్వాతి, కుకింగ్ ఏజెన్సీ ఎ.చిన్నమ్మ, ఆయా అలవాల జయమ్మ, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొని దాతకు, ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల సత్తా..

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : జిల్లాస్థాయిలో జరిగిన స్కిల్స్ పోటీలలో ఎఎస్‌పేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు సత్తా చాటినట్లు హెచ్ఎం రుక్మిణి తెలిపారు. ఆటోమోటివ్ స్కిల్స్‌లో 9వ తరగతి విద్యార్థులు ఐ.సంజన, ఎం.శ్రీ హరిణి, కె.హర్షిత్ భాను జిల్లాస్థాయిలో మూడవ బహుమతి సాధించారు. అందులో జెడిహెచ్ఎస్ హైస్కూల్ ఎఎస్‌పేటకు సంబంధించిన ఆటోమోటివ్ ఇన్‌స్ట్రక్టర్ సిహెచ్ మాల కొండారెడ్డి, ఎలక్ట్రానిక్ ఇన్‌స్ట్రక్టర్ టి.నాగ సుహర్షిత, షేక్.జిలాని భాషా, స్కూల్ అసిస్టెంట్ పి.ఎస్. పాల్గొన్నారు.

రైతులకు యూరియా పంపిణీ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : మండలంలోని చెర్లోఎడవల్లి గ్రామంలో రైతులకు సోమవారం టిడిపి నాయకుల ఆధ్వర్యంలో యూరియా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టిడిపి సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ కేత విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆదేశాల మేరకు ఆత్మకూరు రూరల్ మండలం చెర్లోఎడవల్లి గ్రామ సచివాలయంలోని రైతుసేవా కేంద్రం వద్ద యూరియా పంపిణీ చేసినట్లు తెలియజేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, రైతులు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలి

ప్రజాశక్తి-బిట్రగుంట : ప్రతిఒక్కరూ ఇళ్లలో కనీసం ఒక్క మొక్కనైనా నాటాలని కోవూరు పల్లి టిడిపి సీనియర్ నాయకులు, 9వ వార్డ్ ఇన్‌ఛార్జ్ ఇందుపూరు రామ్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. బోగోలు మండలం కోవూరుపల్లి గ్రామం పోలేరమ్మ గుడి వద్ద మొక్కను నాటే కార్యక్రమాన్ని రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల టిడిపి కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరరావు, ఎపిఐఐసి ఎస్.ప్రభాకర్, కోటిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ రామకృష్ణ పాల్గొని మొక్కలు నాటారు. కార్యక్రమంలో కోవూరుపల్లి టిడిపి సీనియర్ నాయకులు ఇందుపూరు భాస్కర్ రెడ్డి, నాటకరాణి రంగయ్య, నాటకరాణి సీనయ్య, సుబ్బారావు, శివ, స్థానిక టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులకు వైద్య శిబిరం

ప్రజాశక్తి-కావలి : డాక్టర్ రామ్‌సెంటర్ విశ్వోదయ, వెంగళరావు నగర్ అర్బన్ హెల్త్ సెంటర్ల ఆధ్వర్యంలో ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ పథకము కింద సోమవారం గర్భిణులు, బాలింతలకు వైద్య శిబిరం నిర్వహించారు. ఆరోగ్య కేంద్రం వైద్యులు ఎం.మహేష్, గర్భిణులు, బాలింతలకు మెరుగైన వైద్య పరీక్షలు నిర్వహించారు. తదుపరి డాక్టర్ రామ్ సెంటర్ వారు బలవర్ధక పౌష్టిక కిట్లను, విటమిన్ టానిక్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పి.హెచ్.సి. వైద్యులు యం.మహేష్, డాక్టర్ రామ్‌సెంటర్ చైర్మన్ దొడ్ల మనోహర్‌రెడ్డి, డైరెక్టర్ కొనంతాతిరెడ్డి, సామాజిక కార్యకర్త యం.మాలకొండారెడ్డి, కమ్యూనిటీ ఆర్గనైజర్ ప్రసాద్, హెల్త్ అసిస్టెంట్ రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనాన్ని సోమవారం 20వ వార్డు కౌన్సిలర్ సూరా భాస్కర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో భోజనం సంతృప్తికరంగా ఉందా.. అని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల సంతృప్తి వ్యక్తం చేశారని ఆయన పేర్కొన్నారు. ఎంఇఒ అనంతలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులకు భోజనం, చదువు విషయంలో ఎలాంటి ఇబ్బంది లేదని, వాటిపై పూర్తి శ్రద్ధతో ఉన్నట్లు తెలిపారు. కౌన్సిలర్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో స్కూళ్లను తనిఖీ చేసి వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని ఆదేశించడంతో తమ వార్డు పరిధిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించినట్లు తెలిపారు. అనంతరం 500 మంది విద్యార్థులకు భాస్కర్ రెడ్డి సొంత నిధులతో అరటిపండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు చిన్నబ్బాయి, శీనయ్య, భోజన నిర్వాహకురాలు పరంష్మేమా ఉన్నారు.

ఆధునిక టెక్నాలజీతో విద్యాబోధన

ప్రజాశక్తి-ఉదయగిరి : ప్రభుత్వ పాఠశాలల్లో అత్యాధునిక టెక్నాలజీతో కూడిన స్మార్ట్ క్లాస్ రూమ్‌లతో విద్యార్థులకు విద్యను అందించడం అభినందనీయమని మండల విద్యాశాఖ అధికారి తోట శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం స్థానిక మండల పరిషత్ ప్రాథమిక ఆదర్శ పాఠశాల బిసి తెలుగు పాఠశాలను ఆయన తనిఖీ చేశారు. అనంతరం ఆయన మనబడి మన భవిష్యత్ నిధులతో పాఠశాలలో ఏర్పాటు చేసిన స్మార్ట్ క్లాస్ రూమ్ పనులను పరిశీలించారు. మండలంలో మొత్తం ఆరు పాఠశాలలకు ఈ అత్యాధునిక టెక్నాలజీతో కూడిన స్మార్ట్ క్లాస్ పనులు మంజూరైనాయని అతి త్వరలో మిగిలిన పాఠశాలలో కూడా ఈ స్మార్ట్ క్లాస్ పనులు మొదలు పెడతారన్నారు. ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

దుకాణాల్లో తనిఖీలు

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : మండలంలోని హసనాపురం, చిరమన, ఎఎస్‌పేటలోని రెండు కిరాణా షాపులను కావలి తూనికలు కొలతల శాఖ అధికారి షేక్.మోహసిన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అధికారి మాట్లాడుతూ ఎఎస్‌పేటలో కొలతలలో నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న పలు షాపులకు సుమారు రూ.25వేల చలానాలు వేసినట్లు తెలియజేశారు. ఈ దాడులు నిర్వహించే సమయంలో అన్ని దుకాణాలు సుమారు రెండు గంటలసేపు మూత పడడంతో, ఆ ప్రదేశం అంతా ఏం జరిగిందోనని ప్రజలు ఒకింత ఆందోళనకు గురయ్యారు.

చెస్ విజేతగా 'శ్రీచైతన్య' విద్యార్థిని

ప్రజాశక్తి-కావలి : విక్రమ సింహపురి యూనివర్శిటీ ఆధ్వర్యంలో కావలి వి.ఎస్.యు. కాలేజీలో ఇటీవల నిర్వహించిన అంతర కళాశాలల మహిళల చెస్ పోటీలలో, శ్రీ చైతన్య డిగ్రీ కళాశాల కావలి విద్యార్థిని ఉప్పాల రమ్య (తృతీయ సంవత్సరం బి.సి.ఎ.) అద్భుత ప్రదర్శనతో ప్రథమ స్థానం సాధించి కళాశాలకు విశేష గౌరవం తెచ్చింది. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో కళాశాల కరెస్పాండెంట్ డా.బెజవాడ రవికుమార్ మాట్లాడుతూ రమ్య సాధించిన ఈ విజయం విద్యార్థులలో క్రీడాస్ఫూర్తిని పోటీతత్వాన్ని పెంపొందించేలా ఉందని తెలిపారు. కళాశాల డైరెక్టర్ పి.జానకిరామ్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో పాల్గొనడం వల్ల శారీరక, మానసిక దృఢత్వంతో పాటు నాయకత్వ లక్షణాలు పెరుగుతాయన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ పి.వి.ఆర్, డాక్టర్ రవికాంత్, ఫిజికల్ డైరెక్టర్ కె.తిరుపాలు తదితరులు అభినందించారు.

నేడు డయల్ యువర్ డిఎం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు పట్టణంలోని ఆర్‌టిసి డిపోలో మంగళవారం ఉదయం 11 గంటల నుండి 12గంటల వరకు డయల్ యువర్ డిఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ శివకేష్ యాదవ్ సోమవారం తెలిపారు. ప్రయాణికులు ఈ కార్యక్రమంలో పాల్గొని డిపో అభివృద్ధికి, మెరుగైన సేవలు అందించేందుకు తగు సూచనలు, సలహాలు అందించాలని కోరారు. ప్రయాణీకులు 9959225645కు ఫోన్ చేయాలని కోరారు.

నేడు శిక్షణ తరగతులు

ప్రజాశక్తి-కోవూరు : కోవూరు మండలం ఇనమడుగు గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న చెత్త నుంచి సంపద కేంద్రంలో ఉమ్మడి జిల్లాలోని 46 మండలాలకు సంబంధించిన మండలానికి ఒక పంచాయతీ కార్యదర్శికి మంగళవారం శిక్షణా తరగతులను నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ శ్రీహరిరెడ్డి తెలిపారు. ఈ మేరకు సోమవారం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఈ చెత్త నుంచి సంపద కేంద్రంలో చెత్తను ఏ విధంగా సేకరించాల.. దానిని ఏ విధంగా వేరు చేయాలి.. చెత్త నుంచి బలవర్ధకమైన ఎరువును ఏ విధంగా తయారు చేయాలనే అంశాలపై పంచాయతీ కార్యదర్శులకు శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. కార్యక్రమానికి డిప్యూటీ ఎంపిడిఒ శ్రీనివాసులు పర్యవేక్షకులుగా ఉంటారన్నారు.

తమ గోడు వినండి సారూ..

ప్రజాశక్తి-బిట్రగుంట : తల్లికి వందనం పథకం కింద తమ పిల్లలకు డబ్బులు పడలేదని, అధికారులకు తమ గోడు విన్నవించుకున్న పట్టించుకోవడం లేదని మోటార్ వైండింగ్ మెకానిక్ బొందు నరేంద్ర, (చిన్ని) పేర్కొన్నారు. సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా తల్లికి వందనం పథకం తమ పిల్లలకు నగదు జమ కాలేదని, మోటర్ మెకానిక్ బొందు నాగేంద్ర, ఎలక్ట్రీషన్ బి.రవికుమార్, ఎలక్ట్రీషన్ బి.శ్రీనివాసులు, టైలర్ బి.మధులు ఎంపిడిఒ సుబ్రహ్మణ్యంకు తమ ఆవేదనను వ్యక్తం చేసి వినతి పత్రం అందజేశారు.

తాగునీరు సరఫరా చేయాలి : సిపిఎం

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణం 17వ వార్డులో ఉన్న గిరిజన కాలనీకి మున్సిపల్ కొళాయిలకు నీరు సరఫరా చేయాలని సిపిఎం ఆధ్వర్యంలో సోమవారం గిరిజనులు మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం మున్సిపల్ మేనేజర్ ఫణికుమార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ 17వ వార్డులో 100 కుటుంబాల గిరిజనులు నివాసాలు ఉంటున్నారన్నారు. పది సంవత్సరాల నుండి అక్కడ గిరిజనులు నివాసం ఉంటున్నా.. ఇప్పటి వరకు మున్సిపల్ కుళాయి నీటి సరఫరా లేదన్నారు. అందువలన అక్కడ ప్రజలు తాగునీటికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వీరందరూ నిరుపేదలని, కూలి పనులు, చేతివృత్తి, ఇతర పనులు చేసుకుని, ఏ రోజుకారోజు పూట గడువు కుంటున్న పేదలన్నారు. ఇలాంటి వారికి మున్సిపాలిటీ నీటిని సరఫరా చేయక పోవడం ఆశ్చర్యాన్ని కలిగించే విషయమన్నారు. అక్కడ ప్రజలు మున్సిపల్ కొళాయి నీటి సరఫరా చేయాలని ఎన్నోసార్లు మున్సిపల్ అధికారులను అడిగినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదన్నారు. గిరిజనులకు నీటి సరఫరా చేయకుండా ఇది మంచి పరిపాలన ఎలా అవుతుందని, మున్సిపల్ అధికారులు అధికార పార్టీ నాయకులు చెప్పిన పనులు చేయడంలో నిమగ్నమై ఉన్నారన్నారు. దానివల్ల ప్రజా సమస్యలు పరిష్కారం అవడం లేదన్నారు. పట్టణంలో చాలా సమస్యలు ఉన్నాయని, ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి, గిరిజన సంఘానికి మున్సిపల్ నీటిసరఫరా చేసి నీటి ఇబ్బందిని తీర్చాలని డిమాండ్ చేశారు. పరిష్కరించకుంటే దశల వారీ పోరాటాన్ని కొనసాగిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు జి.మధుసూదన్ రావు, ప్రజాసంఘాల నాయకులు ఎస్. మధు, చలంచర్ల లక్ష్మయ్య, సి.హెచ్.సుశీల ప్రజల పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

కాంట్రాక్టు సెకండ్ ఎఎన్ఎంల సమస్యలకు పరిష్కారం చూపాలి

ప్రజాశక్తి-నెల్లూరు

వైద్య ఆరోగ్యశాఖలో కాంట్రాక్టు పద్ధతిలో పని చేస్తున్న సెకండ్ ఎఎన్ఎంల సమస్యలకు కూటమి ప్రభుత్వం పరిష్కారం చూపించాలని డిమాండ్ చేస్తూ ఎపి గవర్నమెంట్ కాంట్రాక్టు 2వ ఎఎన్ఎం యూనియన్ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. సోమవారం కలెక్టరేట్ ఆవరణంలోని తిక్కన ప్రాంగణంలో నిర్వహిస్తున్న ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో కాంట్రాక్టు సెకండ్ ఎఎన్ఎంలు తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చూపించాలని కోరుతూ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కమిటీ నాయకులు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కూటమి నాయకులు కాంట్రాక్టు 2వ ఎఎన్ఎంలకు ఇచ్చిన హామీలల్లో ఒకటైన తమను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. గతంలో అందిస్తున్న విధంగా యూనిఫారం అలవెన్స్ అందజేయాలన్నారు. ఇన్సెంటివ్ అందజేయాలని, గతంలో రూ.2వేలు అందించిందని, అదేవిధంగా కూటమి ప్రభుత్వం అందజేయాలన్నారు. రిటైర్మెంట్ వయస్సు 62 సంవత్సరాలకు పెంచాలని, 180 రోజులు ప్రసూతి సెలవులు కేటాయించాలని, హెల్త్ ఇన్సూరెన్స్ అమలు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించి తమ సమస్యలకు పరిష్కారం చూపకని పక్షంలో రాష్ట్ర వ్యాప్త ఆందోళన చేపడతామన్నారు. కార్యక్రమం లో సిఐటియు జిల్లా గౌరవాధ్యక్షులు కె.అజయ్‌కుమార్, మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు నరమాల సతీష్‌కుమార్, ఆర్.రమాదేవి, ఎస్.విజయ లక్ష్మి, ఎస్. సుప్రజా, ఈ.జయమ్మ, ఆర్.రాధిక, డి.దీనమ్మ, ఆర్.జ్యోతిక పలువురు ఎఎన్ఎంలున్నారు.

జర్నలిస్ట్‌పై దాడి హేయం

ప్రజాశక్తి-బిట్రగుంట : శ్రీ సత్య సాయి జిల్లా హిందూపురం నియోజకవర్గం చిలమత్తూరు మండలంలో ప్రజాశక్తి రిపోర్టర్‌గా పనిచేస్తున్న శంకర్‌పై దాడి చేయడం హేయమైన చర్య అని కావలి ప్రాంతీయ కమిటీ సీనియర్ నాయకులు తుమ్మల వెంకయ్య పేర్కొన్నారు. సోమవారం మండల సిపిఎం కార్యాలయంలో ప్రజాశక్తి రిపోర్టర్‌పై జరిగిన దాడిని ఖండిస్తూ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూపురం నియోజకవర్గం చీలమత్తూరు మండలం కేంద్రంలో జాతీయ ఉపాధి హామీ పథకం కింద రూ.45లక్షలతో సిసి రోడ్లును టిడిపి మండల నాయకులు నాగరాజు యాదవ్ వేశారు. సిసి రోడ్లలో నాణ్యత లేకపోవడంతో ఆ మండలంలో పనిచేస్తున్న ప్రజాశక్తి రిపోర్టర్ శంకర్ వార్తను రాయడంతో అతనిపై నాగరాజు యాదవ్ వారి అనుచరులు కాపు కాచి అతనిపై కర్రలతో విచక్షణ రహితంగా దాడికి పాల్పడడం హేయమైన చర్యని పేర్కొన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధులుగా పనిచేస్తున్న నిజాయితీ జర్నలిస్టులపై భౌతికదాడులకు దిగడం ప్రభుత్వానికి సిగ్గుచేటన్నారు. ఎపి జర్నలిస్ట్ సంఘాలు ఐక్యతతో ఉద్యమ రూపంలో ముందుకు వెళ్లి ఇటువంటి సంఘటనలు తిరిగి పునరావృతం కాకుండా చూడాలని తెలిపారు. కార్యక్రమంలో మండల సిఐటియు అధ్యక్షులు చల్ల నరహరి, సిఐటియు కార్యదర్శి ఎస్.కె, బాదుల్లా, సిఐటియు ఉపాధ్యక్షులు అన్వర్ భాషా, విశ్వనాథరావుపేట శాఖ కార్యదర్శి రామయ్య, కడనూతలశాఖ కార్యదర్శి పొట్లూరి శ్రీనివాసులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కమిషనర్‌కు వినతి

వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : బుచ్చిరెడ్డిపాలెం పట్టణం శేషాద్రి నగర్ నుండి హరిజనవాడకు పోవు దారిలో వీధిలైట్లు వెలగడం లేదని పట్టణ సిపిఎం కార్యదర్శి పోతంశెట్టి శ్రీనివాసులు సోమవారం కమిషనర్ బాలకృష్ణకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముంబయి రోడ్డు నుండి శేషాద్రి నగర్ హరిజనవాడకు పోవు దారిలో వీధిలైట్లు లేక చీకటి మయంగా ఉండడంతో అటుగా వస్తున్న స్కూలు పిల్లలకు, మహిళలకు ఇబ్బందికరంగా ఉందన్నారు. అంతేకాక మున్సిపాలిటీ పరిధిలో పలుచోట్ల గడ్డి పెరిగి పాములు చేరడంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని తెలిపారు. వెంటనే స్పందించిన కమిషనర్ అధికారులకు తెలిపి సమస్యలను పరిష్కరిస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో ఆవాజ్ మండల కార్యదర్శి షేక్ మునీర్ బాషా, సిపిఎం సీనియర్ నాయకులు పడవల సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

భూ ఆక్రమణలపై సమగ్రంగా విచారించాలి

ప్రజాశక్తి-కావలి

కావలిలో రియల్ ఎస్టేట్ భూ ఆక్రమణలపై సమగ్ర విచారణ జరిపించాలని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి పేర్కొన్నారు. గ్రీవెన్స్ సందర్భంగా దళిత సంఘర్షణ సమితి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి మాట్లాడుతూ కావలిలో చుట్టు పక్కల ఉన్న గ్రామాలలో భూ కబ్జాలు ఎక్కువ అయిపోయామని గత ప్రభుత్వంలో ఉన్నప్పుడు విచ్చలవిడిగా ప్రభుత్వ భూములు డొంక భూములు గుంటలు, చిన్నచిన్న చెరువులు సిజెఎఫ్ఎస్ ల్యాండ్, పట్టా భూములు కలిపి మున్సిపాల్టీ లెక్కల అధికారుల ప్రకారం 125 ఎకరాలు ఆక్రమించారన్నారు. ఆముదాల దిన్నెలో దళితుల, గిరిజనులు వుండే ప్రాంతంలో 8ఎకరాలు డొంక భూములు, 3ఎకరాలు శ్మశాన భూములు ఆక్రమించారని తెలిపారు. వారికి శ్మశాన స్థలాలు కూడా లేవన్నారు. చెరువులో శవాలను పూడ్చుకోవాలని అధికారులు చెబుతున్నారని, ప్రస్తుత ప్రభుత్వం భూకబ్జాదారులకు అనుకూలంగా ఉందని పేదల భూములు తీసుకొన్న వారిపై చర్యలు తీసుకొని రియల్ ఎస్టేట్ వ్యాపారులపై సమగ్ర విచారణ జరిపించి భూములు స్వాధీనం చేసుకొని శ్మశానానికి ఇవ్వాలన్నారు. భూకబ్జాదారులకు అనుకూలంగా ఉన్న అధికారులపై చర్యలు తీసుకోవాలని, ఆక్రమణలకు గురైన 125 ఎకరాలు స్వాధీనం చేసుకోవాలన్నారు. గిరిజనుల తరుపున బుజ్జమ్మ, మాజీ సర్పంచ్ అరగల రాములు దళితుల తరుపున జెడ్డా వాసు, శ్యామలమ్మ, తివాతి, ఇంకా అనేకమంది పాల్గొన్నారు.

నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

వేలం నిర్వహణ

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

ప్రముఖ పుణ్యక్షేత్రం, పర్యటక కేంద్రమైన ఎఎస్‌పేట దర్గాకు వచ్చే వాహనాల రుసుము వసూలు పంచాయతీ వేలంను డిప్యూటీ ఎంపిడిఒ మునీరత్నం ఆధ్వర్యంలో నిర్వహించారు. పలువురు గ్రామస్తులు పాటలో పాల్గొనగా షేక్ కరీముల్లా రూ.7లక్షల 21వేలతో వేలం దక్కించుకున్నట్లు డిప్యూటీ ఎంపిడిఒ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఐదు రోజుల్లో వేలం పాడిన సదరు వ్యక్తి పూర్తి అమౌంట్‌ను చెల్లించాలని, ఒకవేళ చెల్లించిన పక్షంలో ఆ వేలం పాటను మళ్లీ పున:ప్రారంభించి కొత్తగా వేలంను చేపడతామని తెలిపారు. ఈ వేలంను దక్కించుకున్న వారు కారుకు రూ.100, ఆటోకు రూ.50, బస్సుకు రూ.120, లారీకి రూ.150 వంతున వసూలు చేసుకోవచ్చని తెలియజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ భర్త షేక్ జిలానీ బాషా, పంచాయతీ కార్యదర్శి షేక్.షరీఫ్, గ్రామస్తులు, పలువురు వార్డ్ మెంబర్లు పాల్గొన్నారు.

టిప్పుసుల్తాన్ జయంతి

ప్రజాశక్తి-కోవూరు : కోవూరు పెళ్లకూరు కాలనీలో బంగ్లా వద్ద టిప్పు సుల్తాన్ 275వ జయంతి కార్యక్రమాన్ని కోవూరు పెళ్లకూరు కాలనీలో సోమవారం ఆవాజ్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కోవూరు ఆవాజ్ మండల కార్యదర్శి ప్రసంగించారు. కార్యక్రమంలో ఎస్.కె బాబు, సంధాని భాయ్, షఫీ, మా భాషా, చాంద్ భాషా, సైకిల్ షాపు మస్తాన్, రియాజ్ అహ్మద్, బాబు, తదితరులు పాల్గొన్నారు.

బాలకోటమ్మ ప్రథమ స్థానం

ప్రజాశక్తి-కోవూరు

రెవెన్యూ క్రీడోత్సవాల్లో కోవూరు సివిల్ సప్లయిస్ డిప్యూటీ తహశీల్దార్ బాలకోటమ్మ ఒక కిలోమీటర్ నడక పోటీలో రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం సాధించి పతకాన్ని కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆమెను పూర్వపు జిల్లా కలెక్టర్ ప్రస్తుత అనంతపురం కలెక్టర్ ఓ.ఆనంద్ ఆమెను ప్రత్యేకంగా అభినందించారు. సివిల్ సప్లయిస్ డిప్యూటీ తహశీల్దార్ బాలకోటమ్మ రాష్ట్రస్థాయిలో పతకాన్ని సాధించడం పట్ల సహచర ఉద్యోగులతో పాటు డీలర్స్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు కృష్ణారెడ్డి అభినందనలు తెలిపారు.

రూ.10వేలు ఆర్థికసాయం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డులో నివాసం ఉంటున్న సయ్యద్ ఖాజావలీ, 45 సంవత్సరాలు గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఆరోగ్యం క్షీణించడంతో ఆదివారం మరణించారు. దహన సంస్కారాలకు శ్రీ సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ అధినేత కంచి పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో రూ.10వేలు ఆర్థిక సాయం సోమవారం సయ్యద్ ఖాజావలి కుటుంబ సభ్యులకు అందజేశారు.

వైసిపి పట్టణ కమిటీ సమావేశం

ప్రజాశక్తి-కావలి

మాజీ ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం కావలి పట్టణపార్టీ నూతన కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కావలిలోని మాజీ ఎమ్మెల్యే కార్యాలయం (నివాసం)లో నూతన కమిటీ ప్రథమ సమావేశాన్ని నిర్వహించారు. ముందుగా వైద్య కళాశాలలను ప్రయివేటీకరణను రద్దు చేయాలని నిరసన తెలియజేసే, దానికి కోటి సంతకాల కార్యక్రమంలో భాగంగా నేడు ముందుగా వార్డులలో సంతకాలు ఇచ్చిన హామీల మేరకు పూర్తిచేసిన వారిని అభినందించారు, నవంబర్ 12న జరగనున్న కోటి సంతకాల కార్యక్రమాన్ని పూర్తిచేసి గవర్నర్‌కు పంపించేటందుకు ముందస్తుగా పార్టీ కార్యాలయం నుండి ఉదయగిరి బ్రిడ్జి సెంటర్ వరకు ర్యాలీగా వెళుతూ, నిరసన తెలియజేస్తూ తర్వాత ఆర్‌డిఒకు వినతిపత్రం అందజేస్తామన్నారు. కార్యక్రమంలో పట్టణ, రూరల్ నాయకులు, కార్యకర్తలు అందరూ అభిమానులు పాల్గొనాలని ర్యాలీకి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని అద్యంతం నడిపించిన పట్టణ అధ్యక్షుడు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి, జిల్లా ఎస్‌సిసెల్ అధ్యక్షుడు పందిటి కామరాజు నిర్వహించారు. కార్యక్రమంలో నూతన కమిటీ సభ్యులు, జిల్లా కార్యదర్శి గంధం ప్రసన్నాంజ నేయులు, కనుమర్లపూడి వెంకట నారాయణ, కే.రాజశేఖర్, జెడ్‌పిటిసి జంపాని రాఘవులు, పరుసు మాల్యాద్రి, కుందుర్తి బ్రదర్స్, అన్నపూర్ణ శీను, మహిళా నాయకులు దామెర్ల నాగేశ్వరమ్మ, వెంగళశెట్టి కళ్యాణి, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాజీ ఎంఎల్ఎ రామిరెడ్డి

ఎస్ఎ-1 పరీక్షలు పరిశీలన

ప్రజాశక్తి-ఉదయగిరి : ఎస్ఎ-1 పరీక్షలను మండల విద్యాశాఖ అధికారి టి.వెంకటేశ్వర్లు పరిశీలించారు. ఈ సందర్భంగా సోమవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న సమ్మేటివ్ అసెస్మెంట్ -1 పరీక్షలను పరిశీలన చేసి మాట్లాడుతూ ప్రశ్న పత్రాలు విద్యార్థులకు ఇచ్చేటప్పుడు జాగ్రత్త వహించి ఇవ్వాలని సూచించారు. పరీక్షలలో విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ చూపించి మంచి ఫలితాలు సాధించాలని తెలిపి పరీక్షల అనంతరం వీలైనంత త్వరగా విద్యార్థుల అసెస్‌మెంట్ బుక్లెట్స్‌ను కరెక్షన్ చేసి మార్కులు ఆన్లైన్‌లో నమోదు త్వరగా చేయాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జి శ్రీనివాస్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కార్మికులకు వేతనాలు చెల్లించాలి

ప్రజాశక్తి-కావలి : కావలి మున్సిపాలిటీలో డైలీ వేజ్ పారిశుధ్య కార్మికులుగా పని చేస్తున్న వారికి వెంటనే వేతనాలు చెల్లించాలని సోమవారం ఎపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) ఆధ్వర్యంలో కావలి ఆర్‌డిఒ ఎం.సన్నీవంశీకృష్ణకు వినతిపత్రం అందజేశారు. కావలి మున్సిపాలిటీలో 2016 నుండి డైలీ వేజ్ పారిశుధ్య కార్మికులుగా 2025 వరకు కొనసాగుతున్న కార్మికుల నెలవారీ వేతనం రూ.10వేలు కొనసాగిస్తున్నారని, పెరిగిన ధరలకు అనుకూలంగా డైలీ వేజ్ కార్మికులకు నెల్లూరు జిల్లా మినిమం వేజ్ కమిటీ జిల్లా కలెక్టర్ 2025 - 2026 ధరలకు అనుకూలంగా డైలీ వేజ్ వర్కర్స్ కమిటీ పారి శుధ్య కార్మికుల వేతనం రూ.597లుగా నిర్ణయించారని, కమిటీ ఏదైతే నిర్ణయించిందో ఆ మేరకు డైలీ వేజ్ వర్కర్స్ వేతనం అమలు చేయాలని, డైలీ వేజ్ వర్కర్స్ జీతాలు ప్రతినెలా సక్రమంగా అందడం లేదని, పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలని కోరారు. కార్యక్రమానికి యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎండ్లూరి ఆదినారాయణ, తన్నీరు వెంకటేష్, సిపిఐ నాయకులు ఎం.వెంకటేశ్వర్లు, దమ్ము దర్గాబాబు తదితరులు పాల్గొన్నారు.

ఎంఎల్ఎకు తిరుమలరెడ్డి కృతజ్ఞతలు

ప్రజాశక్తి-జలదంకి : ఉదయగిరి నియోజకవర్గం ఎంఎల్ఎ కాకర్ల సురేష్‌కు జలదంకి మండలం నూతన కన్వీనర్ మునగాల తిరుమలరెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. నిష్పక్షపాతంగా పార్టీ తనకు అప్పజెప్పిన పనులను నెరవేరుస్తానని పార్టీ అభివృద్ధికి ఎనలేని కృషి కలుపుతానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. జలదంకి మండలం టిడిపి నూతన మండల కన్వీనర్‌గా మునగాల తిరుమలరెడ్డి ఎంపికైనట్లు ఆ పార్టీ నియోజకవర్గ కార్యాలయం నుండి సోమవారం ఒక ప్రకటన విడుదలైంది. చామదుల గ్రామానికి చెందిన మునగాల తిరుమలరెడ్డి ఇప్పటివరకు మండల యువత అధ్యక్షులుగా కొనసాగారు. ఆయన సేవలను గుర్తించిన అధిష్టానం ఆయనకు సముచితమైన మండల కన్వీనర్ పదవిని అప్పచెప్పినట్లు ఆయన అభిమానులు పేర్కొంటున్నారు. 11, 12, 13 తేదీలలో వింజమూరులోని నియోజకవర్గ టిడిపి ప్రధాన కార్యాలయంలో మండల కమిటీ, గ్రామ కమిటీల ప్రమాణ స్వీకారం జరగనుందని నూతన మండల కన్వీనర్ మునగాల తిరుమలరెడ్డి పేర్కొన్నారు. ఈ ప్రమాణ స్వీకారోత్సవానికి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు వృత్తిరీత్యా ఇతర ప్రదేశాలలో ఉండేవారు అందరూ తప్పక హాజరుకావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

'రావెళ్ల'కు రాష్ట్ర పదవి

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : టిడిపి మండల కన్వీనర్ రావెళ్ల వీరేంద్ర చౌదరికి రాష్ట్ర పదవి వరించింది. తెలుగుదేశం పార్టీ విధేయుడుగా ఉంటూ గత కొన్ని సంవత్సరాలుగా టిడిపి మండల కన్వీనర్‌గా, ఇటు పార్టీ బాధ్యతలు నిర్వహిస్తూ ఇందుకూరుపేట మండలంలో ప్రజల సమస్యలు అలుపెరుగని పోరాటం చేస్తూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ప్రజానేత రావెళ్ళ వీరేంద్ర నాయుడుకు రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధి బోర్డు డైరెక్టర్‌గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన అభిమానులు పెద్దఎత్తున వీరేంద్ర చౌదరికి శుభాకాంక్షలు తెలుపుతూ సంబరాలు జరుపుకుంటున్నారు. వీరేంద్ర చౌదరికి పదవి వరించడంలో ముఖ్యపాత్ర వహించిన కోవూరు ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

కోర్టు ప్రకటన

మహారాజ శ్రీఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వినియోగదారుల వివాదాల పరిష్కార కమీషన్ : విజయవాడ

యం.ఎ నెం : 133/2024 ఇన్ ఎఫ్.ఎ నెం:88/2019
(సి. సి నెం : 87/2017, డిసిఎఫ్ నెల్లూరు)

బిట్వీన్ : ది మేనేజరు యుటీఐ ఇన్ ఫ్రాస్ట్రక్టర్ టెక్నాలజీస్ సర్వీసు లిమిటెడ్ (యు . టి. ఐ టెక్నాలజీస్ లిమిటెడ్) మరియు ఇద్దరు ఇతరులు......పిటీషనర్స్ / అఫీలెంట్స్

మరియు

షేక్ వహిద మరియు ఇద్దరు.........కంప్లెయినెంట్స్ / రెస్పాండెంట్స్ టు,

R1) షేక్ వహిద తల్లి : షేక్ రజియా, భర్త షేక్ దీలీఫ్ ముస్లిం, వయస్సు 30సం॥, నివాసం: వెుత్తాలు కాలనీ, నర్సాపురం ఫోస్టు, ఇందుకూరు మండలం, నెల్లూరు జిల్లా. ....1వ రెస్పాండెంట్

R3) షేక్‌బాషా, నివాసం : షేక్ వహిద ఇంటివద్ద, పెనుబల్లి గ్రామము, బుచ్చిరెడ్డి పాలెం మండలం, నెల్లూరు జిల్లా ....3వ రెస్పాండెంట్

పై కోర్టు లో పై పిటీషనర్స్ / అఫీలెంట్స్ ఐ.ఎ పిటిషన్ దాఖలు చేసినారు . సదరు పిటిషన్‌లో కంప్లెయినెంట్స్ / రెస్పాండెంట్స్ అయిన మీకు ఎన్నిసార్లు కోర్టు వారు నోటీసులు పంపిన తీసు కొనకుండా త్రిప్పిపంపిన కారణంగా ఆర్-1, మరియు ఆర్-3 హాజరు నిమిత్తం శ్రీ కోర్టు వారు ది.25-11-2025న వాయిదా వేసినారు. సదరు తేదిన ఉదయం గం॥ 10.30ని॥లకు పై కోర్టు వారి ఎదుట మీరు గానీ, మీ తరుపు న్యాయవాది గారు గానీ, హాజరై తమకుగల ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేని యెడల మీ పరోక్షంగా తీర్మానం చేయగలరని తెలియజేయడమైనది.

(శ్రీకోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది: 25-11-2025
ఇట్లు:- బత్తుల వెంకటేశ్వర్లు, న్యాయవాది, విజయవాడ-2 ఫోన్: 77023 42345

దావా సమన్లు

అర్డర్ రూల్ 1 & 5 ఆఫ్ సి.పి.సి.
కనిగిరి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్.నెం.168/2020

State Bank of India, Main Branch Kanigiri, Represented by its Chief manager .....వాది

వర్సెస్

పోతనబోయిన వీరయ్య మరియు వగైరాలు ....ప్రతివాదులు

మొదటి ప్రతివాది : పోతనబోయిన వీరయ్య తండ్రి చిన్న రాఘవులు పంచాయితీ రాజ్ అసిస్టెంట్ ఇంజనీర్ సాకిన్ : రామాలయం దగ్గర, వెంకం పేట గ్రామం మరియు పోస్టు, గుడ్లూరు మండలం, SPSR నెల్లూరు జిల్లా,

పై నెంబరున వాది దావా పైకము కోరి మీ పైన దావా దాఖలు చేసియున్నారు. గనుక మీకు ఆక్షేపణలున్నచో తే: 24-11-2025 దిన పగలు 10:30 గంటలకు మీరు స్వయంగా గాని లేదా ప్లీడర్ ద్వార గాని, పైకోర్టు వారిఎదుట హాజరై తెలుపుకొనేది. లేనిచో మిమ్ములను ఎక్స్‌పార్టీగా తీర్మానించబడునని తెలుసు కొనేది.

వాయిదా తేది : 24-11-2025
కనిగిరి
తేది: 08-11-2025

// By order of the court //

యం.సుబ్రహ్మణ్యం
వాది తరపు న్యాయవాది
కనిగిరి, ప్రకాశం జిల్లా.

In the Court of the Principal District Motor Accidents Claim Tribunal : Nellore.

E.A.No. 479/2025
E.P.No. 106/2025
M.V.O.P.No. 424/2012

Pakam Anasuyamma - Petitioner/ D.H.R.
Vs
1. Puchalapalli Dayakar Reddy (Died) and 3 others - Respondents / J.D.Rs

Notice

To,
R2. Puchalapalli Hymavathi, W/o Puchalapalli Dayakar Reddy,
R3. Puchalapalli Sandeep Reddy, S/o Puchalapalli Dayakar Reddy
R4. Puchalapalli Saritha, D/o Puchalapalli Dayakar Reddy, R2 to R4 same address residing at Kodurupadu Village, Nellore Rural Mandal, SPSR Nellore District.

పై నెంబరు కేసులో పిటిషనరు / డిక్రీ హోల్డరు మీ మీద పైవారి కోర్టులో E.A.No.479/2025 పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం తే25-11-2025దిన వాయిదా వేసియున్నారు. ఆరోజు ఉదయం 10.30 గంటలకు మీరు స్వయంగా గానీ వకీలు ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసింది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

డి.బాలగోపాల్ రెడ్డి, బి.కాం., బి.ఎల్.,
పిటిషనరు / డిక్రీ హోల్డరు తరపు అడ్వకేటు, నెల్లూరు.

In the Court of the III Addl. District Judge : Nellore.

A.S.No. 40 / 2022

Edala Sulochanamma - Appellant
Vs
1. Edala Anitha and 5 others - Respondents

Notice

To,
R5. Satyavolu Lakshmi Tulasi, W/o Mahendra Reddy, D/o Sudhakar Reddy, Resident of Flat No.202, Poojitha Palace, Satyamji Layout, Kakupalli, Nellore, SPSR Nellore District.

పై నెంబరున అప్పిలెంట్ తే24-01-2022ది న నెల్లూరు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు వారు O.S.No.367/2010 అను దావాలో ఇచ్చిన తీర్పుమీద పై తెలిపిన కోర్టులో అప్పీలు దాఖలు చేసి యున్నారు. సదరు అప్పిలులో మీకు నోటీసు నిమిత్తం తే24-11-2025 దికి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం 10.30 గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

బి.శ్రీనివాసన్, బి.ఎస్‌సి., బి.ఎల్.,
అప్పిలెంట్ తరపు అడ్వకేట్, నెల్లూరు.

EXPANSION OF SURNAME

I, K MANOJ (Old Name, Mentioned in my Passport No.N3054017) Son of K VENUGOPAL, resident of D.No:8-8-10 C/1, Paletivari Street, KAVALI Town, SPSR Nellore Dist. A.P. hereby declare that I have expanded my surname from K. MANOJ to

KANAMARLAPUDI MANOJ
(New Name)
Henceforth, I will be known as
KANAMARLAPUDI MANOJ

CHANGE OF NAME

I, ANNAMREDDY HARA VINOD (OLD NAME), Resident of D.No.24-3-346,1 st Lane,Sujathamma Colony, Nellore, SPSR Nellore District,A.P hereby declare that I have changed my name as

ANNAM REDDY VINOD KUMAR REDDY
(New Name)
S/o ANNAMREDDY SUBBA REDDY
Henceforth, I will be known as
ANNAM REDDY VINOD KUMAR REDDY

In the Court of the Principal District Judge : Nellore.

I.A.No. 747 / 2025
I.A.No. 358 / 2020
O.S.No. 156 / 2013
and
I.A.No. 748 / 2025
I.A.No. 358 / 2020
O.S.No. 156 / 2013
and
I.A.No. 749 / 2025
I.A.No. 358 / 2020
O.S.No. 156 / 2013
and
I.A.No. 750 / 2025
I.A.No. 358 / 2020
O.S.No. 156 / 2013

Gonugunta Venkaiah - Petitioner / Petitioner / Plaintiff
Vs
1. Peddavarapu Seshamma (Died)
2. Gonugunta Sarada - Respondents / Respondents / Defendants

Notice

To,
R2. Gonugunta Sarada, W/o Ramakrishna, Residing at Puchalapalli Vari Street, Kavali Town, Kavali, SPSR Nellore District.

పై నెంబరున పిటిషనరు / వాది I.A.No.358/2020 in O.S.No.156/2013 అను ఫైనల్ డిక్రీ పిటిషన్‌లో 1వ రెస్పాండెంట్ అయిన పెద్దవరపు శేషమ్మ చనిపోయినందున, ఎల్.ఆర్స్ పిటిషన్ సమయానికి వేయనందుకు అబేట్‌మెంట్ అయినందున అబేట్‌మెంట్ ఆర్డర్‌ని సెటసైడ్ చేయమని పిటిషన్ వేయడంలో ఆలస్యమైనందున ఆలస్యాన్ని మన్నించమని కోరుతూ సెక్షన్ 5 ఆఫ్ లిమిటేషన్ యాక్ట్ ప్రకారం I.A.No. 747/2025 ను మరియు అబేట్‌మెంట్ ఆర్డర్‌ని సెటసైడ్ చేయమని I.A.No. 748/2025 ను మరియు పెద్దవరపు శేషమ్మ (1వ రెస్పాండెంట్) వారసురాలిగా 2వ రెస్పాండెంట్‌ను చేర్చమని కోరుతూ మరియు తే07-08-2025దిన I.A.No. 358/2020 అను ఫైనల్ డిక్రీ పిటిషన్‌ను కోర్టు వారు త్రోసివేసినందున సదరు పిటిషన్‌ను రెస్టోర్ చేయమని కోరుతూ పై తెలిపిన కోర్టులో పై తెలిపిన పిటిషన్‌లు దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్లులో మీకు నోటీసు నిమిత్తం తే14-11-2025ది కి వాయిదా వేసియు న్నారు. కావున వాయిదా రోజు ఉదయం 10.30 గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

చతుర్వేదుల శ్రీరామమూర్తి
ఆర్.ఎన్.సునీత
పిటిషనరు / వాది తరపు అడ్వకేట్స్, నెల్లూరు.